క్లుప్తంగా

పదవులతో మరింత బాధ్యత



మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడను సన్మానిస్తున్న నరేష్

పలమనేరు: పార్టీలో పదవులు మరింత బాధ్యతను పెంచుతాయని, ఈ దిశగా అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కండల నరేష్‌కు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ సూచించారు. సోమవారం ఆయన్ను స్థానిక పార్టీ కార్యాలయంలో వెంకటేగౌడను మర్యాద పూర్వకంగా కలిసి నరేష్ సన్మానించారు. విద్యార్థులు, యువత సమస్యలపై పోరాటం చేస్తానని నరేష్ ఆయనకు చెప్పారు. కార్యక్రమంలో హేమంత్‌కుమార్‌రెడ్డి, చెంగారెడ్డి, మురళీకృష్ణ, ముజ్జు, శీను, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వైభోగమే..!



సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు బజారు వీధిలో సోమవారం బేరి వైశ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణోత్సవం తంతును వేద పండితులు భక్త జన సందోహం నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

పంచాయతీ కార్మికులకు ఆయిల్, సోపులు పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు సోపులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఇబ్రహీంఖాన్

రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం ఆయిల్, షోపులను సర్పంచ్ ఇబ్రహీంఖాన్ పంపిణీ చేశారు. అలాగే చిచ్చిలివారిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అరుణమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు సత్యంరెడ్డి, దశరథ శేఖర్‌రెడ్డి, శివగణేష్, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రీధర్



ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని సన్మానిస్తున్న గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ

పలమనేరు: పట్టణంలోని తిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌ను నియమిస్తున్నట్టు సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పాలకమండలిని స్థానిక ఎమ్మెలే అమరనాథ రెడ్డి ప్రకటించారు. అలాగే సభ్యులుగా విజయశేఖర్, శ్యామలమ్మ, ఐశ్వర్య, రోహిణి, నాగరాణి, ఈశ్వరప్రసాద్, రాజేష్, ఆనందతీర్థరావు ఉన్నారు. రానున్న జాతర సందర్భంగా ఈనెల 30 నుంచి మే 18 వరకూ ఉత్సవ కమిటీ కొనసాగుతుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర సందర్భంగా, అమ్మ వారికి సేవలు చేసి మంచి పేరు తేవాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఎమ్మెల్యేను సన్మానించింది.

క్రికెట్ విజేత సామర్లగడ్డ



ట్రోఫీతో విజేత జట్టు

పెద్దపంజాణి: వారం రోజులుగా మండలంలోని రాజుపల్లె యూత్ నిర్వహిస్తున్న బ్లూ వేల్స్ ప్రీమియర్ లీగ్ సీజన్–1 క్రికెట్ టోర్నమెంటులో గంగవరం మండలానికి చెందిన సామర్లగడ్డ జట్టు విజేతగా నిలిచింది. టోర్నీలో 12 టీములు పోటీ పడగా సామర్లగడ్డ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీతో పాటు రూ.50 వేల ప్రైజ్ మనీ కైవసం చేసుకుంది. రాజుపల్లె బ్లూ వేల్స్ టీమ్ రన్నర్స్‌గా నిలిచి ట్రోఫీ, రూ.30 వేల నగదు బహుమతి దక్కించుకుంది. టోర్నీ నిర్వాహకులు యశ్వంత్ రెడ్డి, నరేష్, వేణు, గౌతమ్ రెడ్డి, లోకేష్, చందు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పుంగనూరు: అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని సోమవారం అబ్దుల్ కలామ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయూబ్‌ఖాన్ బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుండె, న్యూరో, కిడ్నీ, క్యాన్సర్‌తో పాటు వివిధ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

జయహో అంబేడ్కర్..!



పుంగనూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప



పుంగనూరు: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు



రొంపిచెర్ల: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

పుంగనూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప పిలుపునిచ్చారు. సోమవారం అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని పుంగనూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించి ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ దళిత రిజర్వేషన్లకు మాత్రమే నాయకుడు కాదని భారత రాజ్యాంగ రూపశిల్పి అని కీర్తించారు. ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ డాక్టర్ బాణావత్ మునీంద్రనాయక్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఆర్ అశోక్, దళిత నాయకులు ఎం.శంకరప్ప, రాజు, చెన్నరాయుడు, శ్రీనివాసులు తదితరులు నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన అధ్యక్ష, కార్యదర్శులు చెంగారెడ్డి, రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి, మృతి చెందిన విశ్రాంత ఉద్యోగులకు నివాళులర్పించారు. అలాగే ఏఐఎస్ఎఫ్ నాయకులు, సీఐటీయూ నాయకులు అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గురురాజారావు, పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: తన కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను తహసీల్దార్ కిరణ్ కుమార్ నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే, అంబేడ్కర్ విగ్రహం వద్ద వివిధ ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. మండల బీసీ సంఘం అధ్యక్షుడు రాజేంద్రనాయుడు, సర్పంచులు ఇబ్రహీంఖాన్, అరుణ, బీజేపీ నాయకులు, దళిత సంఘ నాయకులు, దివ్యాంగుల సంఘం నాయకులు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లె గ్రామ సచివాలయంలో..



పులిచెర్ల(కల్లూరు): 106 రామిరెడ్డిగారిపల్లెలో..

106 రామిరెడ్డిగారిపల్లెలో..

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండలం 106 రామిరెడ్డిగారిపల్లెలో అంబేడ్కర విగ్రహానికి దళిత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, జేడీ నారాయణ, రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..



పెద్దపంజాణి: అంబేడ్కర్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప



వి.కోట: నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ యువరాజ్

పెద్దపంజాణి: మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ ఎస్ రెడ్డెప్ప, అలాగే, జై భీమ్ యూత్ ఫౌండేషన్ చైర్మన్ బి శంకర్, మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు మంజునాథ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాలలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి, ఎంపీడీఓ బాలాజీ, సింగిల విండో మాజీ చైర్మన్ శంకరప్ప, వాల్మీకి నాయకులు దొరస్వామి, గడిదేసి వెంకట్రమణ, మణి, శంకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎంపీపీ వెంకటరమణ, పార్టీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరిరాజారెడ్డి, అంబేడ్కర్ సంఘ సభ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచులు రాజప్ప, వెంకటేష్, వైస్‌సర్పంచ్ తబ్రాజ్, మండల వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: వి.కోట మండల పరిషత్ కార్యాలయం, అంబేడ్కర్ సర్కిల్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యువరాజ్, పార్టీ నాయకులు, అంబేడ్కర్ సేన నేతలతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, నాయకులు మంజునాథ్, చలపతి, హరి, బాబు, పూలనాగ, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.



గంగవరంలో..



బైరెడ్డిపల్లె ఎంపీడీఓ కార్యాలయం వద్ద..

ఆదర్శనీయులు అంబేడ్కర్



కుప్పం: ఇంజినీరింగ్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



కుప్పం 7వ వార్డులో నివాళులు అర్పిస్తున్న నాయకులు

కుప్పం రూరల్: అంబేడ్కర్ ఆదర్శనీయులని బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు ప్రస్తుతించారు. ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

7వ వార్డులో...

కుప్పం మున్సిపాలిటీ 7వ వార్డులో అంబేడ్కర్ జయంతి వేడుకలను కౌన్సిలర్, వైఎస్సార్ సీపీ నాయకులు నాగరాజు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కుప్పంలో..

కుప్పం: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి అధికార పార్టీ నాయకులు, కడా కార్యాలయ ప్రాంగణంలో పీడీ వికాస్ మర్మత్ మండల పరిషత్ సమావేశ మందిరంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండు వద్ద ర్యాలీ అనంతరం అన్నదానం చేశారు. ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, స్థానిక నాయకులు రాజ్‌కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కుప్పం ఆర్టీసీ బస్టాండులో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం



రామకుప్పంలో..

రామకుప్పంలో..

రామకుప్పంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోహన్ నాయక్, భాస్కర్ నాయక్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: మండలంలోని శెట్టిపల్లె, సంగనపల్లె, గుడుపల్లె, చీకటిపల్లె గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఆయన చిత్ర పటానికి అధికారులు, ఉద్యోగులు నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో ఎస్ఐ శ్రీనివాసులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాబునాయుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గుడుపల్లె: అన్నదానం చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

అంబేడ్కర్ ఆశయాలను సాకారం చేసింది జగనన్నే..!





నివాళులు అర్పించిన అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, నేతలతో కలిసి అన్నదానం చేస్తున్న వెంకటేగౌడ

పలమనేరు: అధికారంలో ఉన్నప్పుడు గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసి అంబేడ్కర్ ఆశయాలను సాకారం చేసింది తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినేనని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ స్పష్టం చేశారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని వైఎస్సార్ సీపీ శ్రేణులు, మాల మహానాడు, దళితనేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు, ఎస్సీ ఉపాధ్యాయ సంఘాలు పలమనేరులో ఘనంగా నిర్వహించాయి. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వెంకటేగౌడ నివాళుర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తైన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అంతేకాకుండా అంబేడ్కర్ స్ఫూర్తితో జగనన్న జనరంజక పాలన చేస్తే..ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ విరచిత దుర్మార్గ పాలన చేస్తోందని విమర్శించారు. అలాగే అంబేడ్కర జయంతిని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, ఏపీ ఎన్జీవోలు, పీపీఎస్, సీపీఎం, బీసీ ఫ్రంట్, బీజేపీ, ఎస్సీసంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ హేమంత్‌కుమార్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ బాలాజీనాయుడు, బైరెడ్డిపల్లి, గంగవరం కన్వీనర్లు కేశవులు, భాస్కర్‌రెడ్డి, ఎస్సీ నాయకులు శ్యామ్‌సుందర్‌రాజు, ప్రహ్లాద, సుందరేష, శీను, భరత్, సుందరేష్, పవన్, అనిల్, నాయకులు జాఫర్, మురళీకృష్ణ, చెంగారెడ్డి, ఎస్టీ నాగరాజు, దయానంద్‌గౌడ తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమాన్ని పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నిర్వహించారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

మెరుగైన వైద్యసేవలందించండి

వి.కోట: ఆస్పత్రి అభివృద్ధి నూతన కమిటీ సహకారంతో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషి చేయాలని ఎమెల్యే అమరనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రిగా చేయడానికి కృషి చేస్తానన్నారు. ఎంఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, నాయకులు రంగనాథ్, రాంబాబు, ధీరజ్ తదితరులు తపాల్గొన్నారు.

నిర్లక్ష్యం వలనే అగ్ని ప్రమాదాలు



అగ్ని ప్రమాదాల నివారణపై పోస్టర్లు విడుదల చేస్తున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు, సిబ్బంది



పలమనేరు: అగ్ని ప్రమాద మృతులకు నివాళులు అర్పిస్తున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది

పుంగనూరు: ప్రస్తుత వేసవికాలంలో మానవుల నిర్లక్ష్యం, చిన్న చిన్న తప్పిదాల వలనే అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అవగాహన కలిగి ఉంటే ఇవి తలెత్తకుండా చూసుకోవచ్చని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు అన్నారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని ఫైర్‌స్టేషన్లో పోస్టర్లు విడుదల చేసి ఆయన మాట్లాడారు. వారోత్సవాలను ఈనెల 20వ తేదీ వరకు పలు ప్రాంతాలలో నిర్వహిస్తామన్నారు. ప్రజలు బీడీలు, సిగిరెట్లు తాగి ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. అలాగే వంటింట గ్యాస్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వంట పని పూర్తి కాగానే తక్షణమే గ్యాస్ ఆఫ్ చేయాలన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రజలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కుప్పంలో..

పలమనేరు: పట్టణంలోని ఫైర్ స్టేషన్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా సీఐ నరసింహరాజు హాజరయ్యారు. ఈనెల 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తామని ఫైర్ ఆఫీసర్ మనోగరన్ తెలిపారు. గతంలో అగ్ని ప్రమాదాల్లో మృతిచెందిన వారికి నివాళుర్పించారు. కార్యక్రమంలో వారోత్సవాల కరపత్రాలను పంపిణీ చేశారు.

కుప్పం : స్థానిక ఫైర్ స్టేషన్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

వైఎస్సార్‌సీపీ కమిటీల నియామకం

కుప్పం: నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ కమిటీలను నియమిస్తూ సోమవారం అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. రామకుప్పం, శాంతిపురం, గుడుపల్లె, కుప్పం, కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గతంలోఅధ్యక్షులను నియమించడం విదితమే.

గుడుపల్లె : మండల ఉపాధ్యక్షులుగా ఆర్.కృష్ణమూర్తి, చెంద్రాయన్, జనరల్ సెక్రటరీగా సురేష్, గవాస్కర్ రాజు, హరినాథరెడ్డి, సెక్రటరీగా రాజు, రాజశేఖర్, మురుగేష్, బజ్జప్ప, ఎ.వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా వెంకటాచలం, అన్సర్, రామ్మూర్తి, అప్పయ్య గౌడు, రామచంద్ర, చంద్రప్ప, నాగిరెడ్డి, నరసింహులు, గజేంద్రరెడ్డి, శంకర్ నారాయణ, గజేంద్ర, అశ్వత్తప్ప, బాబు, గంగప్ప, ఆర్.వెంకటాచలం, ఈశ్వర్, మోహన్‌బాబు, సోమశేఖర్ తీర్థగిరి, మణి, వేణుగోపాల్ నియమితులయ్యారు.

కుప్పం మండలం: మండల ఉపాధ్యక్షులుగా చిన్నదొరై, బసవరాజు, జనరల్ సెక్రటరీగా కుమారస్వామి, ఏడీఎస్ శరవణ, టి.రాజప్ప,శంకర్, కార్యదర్శులుగా వీసీ మణికంఠ, అక్తర్, రామలింగ గౌరప్ప, ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులుగా కృష్ణమూర్తి, సుబ్రమణ్యం, పుష్పనాథన్, మూర్తి, జి.మల్లప్ప, కె.శశికుమార్, జయశంకర్, రాజేష్, వీరరాఘవన్, టి.మురళీధర్, గణపతి, రవి, జి.మురుగేష్, ఏ.శ్రీనివాసులు, మహేష్, గణపతి, మనోహర్, ఎం.రమేష్, టి.సతీష్, దయాసాగర్, ఆర్ముగం, సి.గోవర్ధన్, ఎస్.సురేష్, దేవరాజ్, శరవణ, యశ్వంత్, ఆర్.శీన, శ్రీనివాస, నవీన్ నియమితులయ్యారు.

కుప్పం మున్సిపాలిటీ : ఉపాధ్యక్షులుగా ఆర్.మునిరాజ్, మోహన్‌రామ్, జనరల్ సెక్రటరీగా ఎమ్.నాగరాజు, గణపతి, రాజ్‌కుమార్, టి.వెంకటాచలం, డి.విజయ్‌కుమార్, సెక్రటరీగా అరవింద్, సయ్యద్ అలీ, రంగన్న, ఇళయారాజ్, కార్యవర్గసభ్యులుగా కుమరేష్, నరేష్, షబ్బీర్, ఆర్.రమేష్‌రెడ్డి, ఎస్.సునీల్‌కుమార్, ఆర్.రవికుమార్. ఎం.రాజా, శివలింగం, సంతోష్, వెంకటేష్, బాబు, తిమ్మరాయ, శరవణ, మునిరాజు, నాగరాజు, దేవరాజు, మునీంద్ర, క్రిష్ణ, మురుగేష్, జయశంకర్, రాముడు, జట్నీ, మోహన్, కుమార్, ముత్తుకుమార్, అరుణ్, చంద్ర, ఆర్.వెంకటేష్, తంగరాజ్, సి.హరిప్రసాద్, దినేష్, రాజా, మంజునాథ్, దేవరాజ్, అవినాష్, ప్రశాంత్, నవీన్, మహేంద్ర, అరవింద్, అప్పు, మహాలింగం, సాధరి నియమితులయ్యారు.

శాంతిపురం మండలం: మండల ఉపాధ్యక్షులుగా ప్రభాకర్‌రెడ్డి, నాదముని, జనరల్ సెక్రటరీగా కుమార్ రాజా, మంజు, రామక్రిష్టారెడ్డి, శ్రీనివాసులు, సెక్రటరీలుగా వెంకటప్ప, ఎండి.బాబు, చలపతి, జానకిరామ్, జ్ఞానేంద్ర, కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్, వెంకటాచలం, ఎస్‌కె.మంజునాథ్, బిఎన్.సుబ్రమణిరెడ్డి, ఎన్.శ్రీనివాసులు రెడ్డి, గోవిందప్ప, బీరప్ప, శంకర్‌రెడ్డి, గణేష్‌బాబు, జి.వెంకటేష కెడి.మురుగేష్, గోవిందప్ప, నాయర్, అశోక్, లోకేష్, సుబ్రమణ్యం, మునెప్ప, మంజునాథరెడ్డి, లక్ష్మీపతి, ఎన్.గోవిందప్ప, ఎం.సి.జయప్ప, భాస్కర్, తేజ, కె.వి.శ్రీనాథ్, శ్రీనివాసులు, గణేష్, రమణప్ప, రాజేంద్రప్రసాద్, రమణారెడ్డి, చంద్రప్రసాద్, కేశవరెడ్డి, యువరాజ్, మంజు, అమరనాథరెడ్డి, సుబ్రమణ్యం నియమితులయ్యారు.

రామకుప్పం మండలం: మండల ఉపాధ్యక్షులు పెనవేలుసింహా, బిసి.రావి నాయక్, జనరల్ సెక్రటరీలుగా కె.రాజగోపాల్, ఎస్.నాగరాజు, గోవర్దన్, తహీద్ బాషా, సెక్రటరీలుగా కె.గంగయ్య, షేక్ అహ్మద్, మంజునాథ్, హరినాథరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కె.లోకనాథం, జె.సుబ్రమణ్యం, ఆర్.వెంకటాచలపతి, దేవేంద్రనాయక్, సుదర్శనరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శంకరప్ప, సుబ్రమణ్యం, జిఎస్.సెంథిల్ కుమార్, ఎస్.శివశంకర్, కె.సుబ్రమణ్యం రామిరెడ్డి, దేవరాజులురెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నరేష్, కుమార్ నాయక్, హరికుమార్, అరుణ్ రెడ్డి, రాజేష్ కుమార్, పెరుమాల్, శంకర్ రెడ్డి, ఆర్.శివనేష్, మునిరత్నం, కామరాజునాయక్, మణి, చంద్రబాబు, ప్రకాష్, నంద్యానాయక్, సత్యరాజు, సుబ్రమణ్యం, ఖాదర్ బాషా, జి.సుధాకర్, చక్రీ నాయక్, నరేంద్రరెడ్డి, మంజునాథరెడ్డి నియమితులయ్యారు.

• అగ్నిగుండ ప్రవేశం



బైరెడ్డిపల్లె: మండలంలోని నాగిరెడ్డిపల్లె-టీఎన్ కుప్పం గ్రామాల నడుమ ఉన్న శ్రీసోమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం అగ్నిగుండ ప్రవేశం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. గంగాదేవి, పార్వతీదేవి సమేత సోమేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పుష్పాలతో అలంకరించి మండపంపై కొలువుదీర్చారు. అనంతరం భక్తులు అగ్నిగుండంలో ప్రవేశించి మొక్కులు చెల్లించారు. తలలపై టెంకాయలు పగులకొట్టారు.

మృత్యుంజయేశ్వరస్వామి సేవలో జెడ్పీ చైర్మన్



చౌడేపల్లె: స్థానిక శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామిను సోమవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా చైర్మన్ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వచనం పలికారు. బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, ఎంపీటీసీ శ్రీరాములు, ఎంపీడీఓ లీలామాధవి పాల్గొన్నారు

చౌడేపల్లెలో గంగజాతర సందడి

నేడే అమ్మవారికి కల్యాణోత్సవం



చౌడేపల్లె: స్థానికంగా నడిబొడ్డున నడివీధి గంగమ్మ జాతర ఈనెల 15,16 తేదీలలో నిర్వహించడానికి నిర్వాహక కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు అనంతరం చాకలివారి ఇంట కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. జిల్లాలో నిర్వహించే గంగజాతర లో చౌడేపల్లె జాతరలోనే కల్యాణోత్సవం నిర్వహించడం ప్రత్యేకత! రెండు రోజులుగా దున్నపోతుకు ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వీధుల్లో ఊరేగిస్తున్నారు. జాతర ప్రారంభానికి ముందు సారె గంపను తీసుకెళ్లి నాయునివారి పాళ్యంలోని శిలకు మేళతాళాల మధ్య పూజలు చేయడం ఆనవాయితీ. అనంతరం జాతర మొదలవుతుంది. వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని పూజలు చేయడం, మొక్కులు చెల్లించడం ఆచారం.